## రైతులను నిండా ముంచినట్టే..



నెక్కొండ: మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లంటే చిన్న, సన్నకారు రైతన్నలను నిండా ముంచుడే. తెలంగాణలో అంతా త్రీ, ఫైవ్ హెచ్‌పీ మోటర్లతోనే బావుల కాడ వ్యవసాయం సాగుద్ది. వాగులు, ఏర్ల కాడ మాత్రమే 10హెచ్‌పీ మోటర్లు నడుస్తయ్. 10హెచ్‌పీ మోటరు కొని ఎవుసం చేయాలంటే లక్ష రూపాయల దాక పెట్టుబడి అవుతుంది. మూడు గంటల కరెంట్ విధానం వచ్చినా, 10హెచ్‌పీ మోటర్లు వాడినా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, మోటర్లు కాలిపోతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతాయి. 24గంటలు ఉచితంగా, నాణ్యమైన విద్యుత్‌తో బాగా పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్న రైతన్నలకు కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులు రావడం ఖాయం.

***- తడుగుల జనార్దన్, మోటర్ వైండింగ్ మెకానిక్, నెక్కొండ మండలం***

## ధరణి తీసేస్తే అంతా ఆగమాగమే..



నెక్కొండ: సీఎం కేసీఆర్ తెచ్చిన రైతుబంధుతో మంచిగుంటున్నం. అదునుకు పెట్టుబడి సాయం అందుతున్నది. ధరణి తీసేస్తే మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థ వచ్చి పడ్తది. కష్టపడి సంపాయించుకున్న పైసలతో భూములు కొనుక్కున్నోళ్లు ఆగమాగమైతరు. భూమి దున్నలేక చేతకాని రైతులు కౌలుకు ఇచ్చుకుంటున్నరు. కౌలురైతుల పేర్లు రికార్డులకు ఎక్కిస్తే భూ యజమానులకు ఎసరొస్తది. కౌలు రైతుకు రైతుబంధు పైసలు వస్తయ్. అసలురైతుకు రావు. ధరణి తీసేస్తే వీఆర్ఏలు, వీఆర్వోలు, తహసీల్దార్ ఆఫీసోళ్లు ఇష్టమొచ్చినట్లు రికార్డులు మార్చేస్తరు. రైతులు, కౌలురైతుల మధ్య కొట్లాటలొస్తయి. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులంతా కష్టాలపాలవుతారు. సీఎం కేసీఆర్‌కు మద్దతియ్యాలె.

***- తరాల రాములు, రైతు, అలంకానిపేట, నెక్కొండ మండలం***



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నర్సంపేట రూరల్, నవంబర్ 21: మండలంలోని ఆకులతండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15మంది యూత్ సభ్యులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్ల అనిల్, బోయిని సంజయ్, మహ్మద్ ఇమ్రాన్, కూకట్ల అజయ్, కూకట్ల రాజ్‌కుమార్, కూకట్ల కర్ణాకర్‌తోపాటు మరికొందరు చేరగా, వీరికి నర్సంపేట బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కూకట్ల రవి, కార్యదర్శి ధరావత్ విజయ్, వార్డు సభ్యులు బోయిని సమ్మాలు, బోయిని రాకేశ్, పాశికంటి శంకర్‌లింగం, మూడు యాకూబ్, భూక్య చంద్రు ఉన్నారు.



ఆకులతండాలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి

నెక్కొండ, నవంబర్ 21: బీఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఈదునూరి రమేశ్ అన్నారు. మండలంలోని అలంకానిపేటలో మంగళవారం దళితుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితుల్లో ఆర్థిక, సామాజిక మార్పులు తెచ్చేందుకు దళితబంధు పథకంతో శ్రీకారం చుట్టారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాడిగేదెల పథకాన్ని సమర్థంగా అమలు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని అన్నారు. పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకన్న, మండల దళిత నాయకులు ఈదునూరి వెంకన్న, టీఎస్ ఎమార్పీఎస్ అధ్యక్షుడు తడుగుల జనార్థన్, మండల నాయకులు గడ్డం రమేశ్, ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



అలంకానిపేటలో మాట్లాడుతున్న ఈదునూరి రమేశ్

## ఘనంగా మత్స్యకార్మిక దినోత్సవం

నర్సంపేట రూరల్, నవంబర్ 21: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం మత్స్యకార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామాల్లో మత్స్యకార్మిక జెండాలను ఆయా గ్రామాల ముదిరాజ్ కుల పెద్దలు ఎగురవేశారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడారు. మత్స్యశాఖ కమ్మపల్లి, చంద్రయ్యపల్లి బాధ్యులు పెండ్యాల భిక్షపతి, పెండ్యాల మునేందర్, పెండ్యాల మధు, కృష్ణ, రమేశ్, రవి, రాజు, ఉప్పుల రాజు, దినేష్, రాజ్‌కుమార్, సమ్మయ్య, సాంబయ్య, సంతోశ్ ఉన్నారు.



మత్స్యకార్మిక జెండాను ఎగురవేస్తున్న ముదిరాజ్ కుల పెద్దలు

# కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా బుద్ధి చెప్పాలి

### ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 21: కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా బుద్ధి చెప్పాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే కరెంటు మూడు గంటలే ఇస్తామని చెబుతున్నారని, దాంతో రాష్ట్రం అంధకారం కావడం ఖాయమన్నారు. రైతుబంధు అవసరం లేదని కాంగ్రెస్ నాయకుడు అంటున్నారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారవుతుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల హామీలను నమ్మొద్దని కోరారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మాప్రసాద్, గంప సునీతా రఘునాథ్ పాల్గొన్నారు.



నర్సంపేట: ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్



నర్సంపేట రూరల్ : మహేశ్వరంలో ఇంటింటా ప్రచారం

### ఊరూరా విస్తృతంగా..

నర్సంపేట రూరల్: మండలంలో ఊరూరా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం విస్తృతంగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే పెద్దిని గెలిపించాలని శ్రేణులు మంగళవారం ప్రచారం చేశారు. మండలంలోని మహేశ్వరంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, యూత్ కన్వీనర్ పిన్నింటి దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఉపసర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, వార్డు సభ్యుడు బొడిగె వినయ్ ప్రచారం నిర్వహించారు. ఆకులతండాలో మాజీ సర్పంచ్ కిషన్, ముఖ్యనాయకులు దరావత్ విజయ్‌కుమార్, పాశికంటి శంకర్‌లింగం, కూకట్ల రవి, బోయిని సమ్మాలు, కుమారస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు.



నర్సంపేట రూరల్ : ఇటుకాలపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



నర్సంపేట: 11వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ గంప సునీతా రఘునాథ్



నర్సంపేట రూరల్ : ఆకులతండాలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

## 'పెద్ది' గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నర్సంపేట రూరల్, నవంబర్ 21: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలని నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని కమ్మపల్లి, దాసరిపల్లి గ్రామాల్లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన యూత్ కమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి, అభివృద్ధిలో నర్సంపేటను ముందు వరుసలో నిలబెట్టిన ఎమ్మెల్యే పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 60ఏండ్లలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని గడిచిన 5ఏండ్లల్లో ఎమ్మెల్యే పెద్ది చేశారని తెలిపారు. అన్ని గ్రామాల్లో 100శాతం సీసీ రోడ్ల నిర్మాణం, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లాల కర్ణాకర్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల భిక్షపతి, ముఖ్యనాయకులు వల్లుబెల్లి ప్రతాప్‌రెడ్డి, చిలువేరు శ్రీనివాస్, పెండ్యాల మునేందర్, గణపతిరెడ్డి, బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, రాజు, రమేశ్ ఉన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

నర్సంపేట రూరల్, నవంబర్ 21: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పోలింగ్ అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని నర్సంపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మండలంలోని లక్నేపల్లి బిట్స్ కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధులను పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృతనిశ్చయంతో పనిచేయాలని సూచించారు. శిక్షణలో గ్రహించిన విషయాలను ఎన్నికల్లో విధిగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల సంఘం జారీచేసిన నూతన నిబంధనల ప్రకారం ప్రతిఒక్కరూ నడుచుకోవాలన్నారు. నర్సంపేట, ఖానాపురం తహసీల్దార్లు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పూజలు

నర్సంపేట, నవంబర్ 21: నర్సంపేట అయ్యప్ప ఆలయంలో 23వ మండల పూజోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అయ్యప్ప ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో భక్తులు అయ్యప్ప మాలలను ధరించారు. అయ్యప్ప భజనలను చేశారు. మహాన్నదానం చేశారు. అన్నదాతలు వనమాల చంద్రప్రకాశ్, కవిత, దొడ్డ రమాదేవి, రమేశ్, తిరుమలదేవి, వైష్ణవి, రామకృష్ణ, స్రవంతి, రితిష్మా, డోలి దుర్గాప్రసాద్, మహేశ్వరీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



అయ్యప్ప ఆలయంలో భక్తుల పూజలు

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నర్సంపేట, నవంబర్ 21: నర్సంపేటలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఆచరిస్తున్నారని తెలిపారు. సత్యనారాయణస్వామిని భక్తుల మొక్కులు తీర్చుకున్నారు. రమేశ్, తోట బాలభాస్కర్‌గుప్తా, వంగేటి గోవర్దన్, బ్రాహ్మణపెల్లి సుమన్, వేముల రాజు, అంచూరి కృష్ణమూర్తి, గర్రెపెల్లి శ్రీనివాస్, బాదం విజయ్, దొడ్డ రవీందర్, శింగిరికొండ రజినీ, ఇమ్మడి పద్మ పాల్గొన్నారు.